


# మరింత సహజంగా సాక్ష్యమును ఎలా పంచుకోవాలి

*పరిచర్యచేయుట సాక్ష్యమిచ్చుట. పరిచర్య చేయుటలో సౌలభ్యత వలన సాంప్రదాయక, మరియు అనధికారిక విధానములలో మనము సాక్ష్యమును పంచుకొనుటకు అవకాశములను హెచ్చించును.*

“అన్ని సమయములలోను, మరియు అన్ని విషయములలోను మరియు అన్ని స్థలములలోను దేవునికి సాక్షులుగా నిలబడుటకు” (మోషైయ 18:9) మనము నిబంధన చేసుకున్నాము. మన సాక్ష్యములను పంచుకొనుట ఒక సాక్షిగా నిలబడుటలో ఒక భాగము మరియు ఎవరైనా ఒకరి హృదయమును స్పృశించుటకు పరిశుద్ధాత్మను ఆహ్వానించుటకు మరియు వారి జీవితమును మార్చుటకు ఒక శక్తివంతమైన విధానము.

“ఆత్మలోనుండి జన్మించి పరిశుద్ధాత్మచేత నిర్ధారించబడిన సాక్ష్యము—నిజమైన సాక్ష్యము, జీవితాలను మార్చును,” అని పన్నెండుమంది అపోస్తలుల కూటమి యొక్క తాత్కాలిక అధ్యక్షులైన, అధ్యక్షులు ఎమ్. రస్సెల్ బల్లార్డ్ చెప్పారు.[1]

కానీ మన సాక్ష్యమును పంచుకొనుట మనలో కొందరికి భయపెట్టేదిగాను లేక అసౌకర్యమైనదిగాను ఉండగలదు. మన సాక్ష్యమును పంచుకొనుట మనకు అసౌకర్యంగా ఉండవచ్చు, ఎందుకనగా మన సాక్ష్యమును పంచుకొనుట మనము ఉపవాసపు, సాక్ష్య సమావేశములోను లేక ఒక పాఠము బోధించినప్పుడు మనము చేసేదానిగా ఆలోచిస్తాము. ఆ అధికారిక సందర్భాలలో మనము తరచుగా వాడే కొన్ని నిర్దిష్టమైన పదములు మరియు పదజాలములు సహజమైన సంభాషణలో అసందర్భముగా తోచవచ్చును.

అనుదిన సందర్భాలలో మనము నమ్మేదానిని పంచుకొనుట ఎంత సులభమైనదో మనము గ్రహించినప్పుడు, మన సాక్ష్యములను పంచుకొనుట మన జీవితాలలోను మరియు ఇతరుల జీవితాలలోను మరింత సక్రమమైన దీవెన కాగలదు. ప్రారంభించుటకు మీకు సహాయపడుటకు ఇక్కడ కొన్ని ఉపాయములున్నాయి.

## దానిని సాధారణమైనదిగానుంచుము

“నా సాక్ష్యమును పంచుకొనుటకు నేనిష్టపడుచున్నాను,” వంటి వాక్యముతో ఒక సాక్ష్యము ప్రారంభించబడనవసరము లేదు, మరియు అది “యేసు క్రీస్తు నామములో, ఆమేన్,” తో ముగించబడనవసరం లేదు. ఒక సాక్ష్యము మనము నమ్మి, సత్యమని ఎరిగిన దాని యొక్క వ్యక్తీకరణ. వీధిలోని మీ పొరుగింటి స్త్రీ కలిగియున్న సమస్యను గురించి ఆమెతో మాట్లాడుచు, “దేవుడు ప్రార్థనలకు జవాబిచ్చునని నేనెరుగుదును,” అని చెప్పుట, సంఘములో వేదిక నుండి సాక్ష్యమును పంచుకొన్నంత శక్తివంతమైనదిగా ఉండగలదు. పొందికైన భాషనుండి శక్తి రాదు; అది పరిశుద్ధాత్మ సత్యమును

నిర్ధారించుట నుండి వచ్చును (సిద్ధాంతము మరియు నిబంధనలు 100:7–8 చూడుము).

## సహజమైన సంభాషణలో సాక్ష్యమును పంచుకొనుట

మనము పంచుకొనుటకు సమ్మతించిన యెడల, అనుదిన సంభాషణలలో సాక్ష్యమును పంచుకొనుటకు అవకాశములు మన చుట్టూ ఉంటాయి. ఉదాహరణకు:

- మీ వారాంతము గురించి ఎవరైనా మిమ్మల్ని అడిగినపుడు "అది గొప్పగా ఉన్నది,"అని మీరు జవాబిచ్చారు. "నాకు కేవలము అవసరమైనది సంఘము."
- మీ జీవితములో ఒక సవాలు గురించి తెలుసుకున్నప్పుడు ఎవరైనా "నేను చాలా విచారిస్తున్నాను," అని సానుభూతిని వ్యక్తపరచారు. "మీ సానుభూతికి ధన్యవాదములు," అని మీరు జవాబు చెబుతారు. ఈ సవాలుయందు దేవుడు నాకు సహాయపడతారని నాకు తెలుసు. ఇదివరకు ఆయన నాకు సహాయపడ్డారు."
- ఒకరు వ్యాఖ్యానిస్తారు: "ఈ భయంకరమైన వాతావరణము త్వరగా మారుతుందని నేనాశిస్తున్నాను," లేక " బస్సు నిజంగా ఆలస్యంగా వస్తుంది," లేక "ఈ ట్రాఫిక్ చూడండి." మీరిలా స్పందించగలరు: "అంతా సవ్యముగా జరుగుటకు దేవుడు సహాయపడునని నాకు ఖచ్చితంగా తెలుసును."

## మీ అనుభవాలను పంచుకొనుము

మన సవాళ్లను గూర్చి మనము ఒకరినొకరితో తరచుగా మాట్లాడతాము. ఎవరైన ఒకరు తాము ఎదుర్కొనుచున్న దాని గురించి మీకు చెప్పినప్పుడు, మీ శ్రమలందు దేవుడు మీకు సహాయపడిన సందర్భము గురించి మీరు పంచుకోవచ్చు మరియు ఆయన వారికి కూడా సహాయపడగలరని మీకు తెలుసని సాక్ష్యమివ్వవచ్చు. మన శ్రమలందు ఆయన మనల్ని బలపరుస్తున్నానని ప్రభువు చెప్పారు, కనుక "ఇక మీదట మీరు నాకు సాక్షులుగా నిలబడునట్లు మరియు నేను ప్రభువైన దేవుడను నా జనులను వారి యొక్క శ్రమలలో దర్శించుచుదునని మీరు నిశ్చయముగా తెలుసుకొనునట్లు నేను దీనిని జేసెదను" (మోషైయ 24:14). మన శ్రమలందు ఆయన మనకేలా సహాయపడ్డారో మనము సాక్ష్యమిచ్చినప్పుడు ఆయన యొక్క సాక్షులుగా మనము నిలబడగలము.

## సిద్ధపడియుండుము

మనలో కొందరికి, సిద్ధపడకుండా సమయస్ఫూర్తితో సాక్ష్యమిచ్చుట, భయం కలిగించవచ్చు. మనము ముందుగా సిద్ధపడగల విధానములున్నాయి మరియు "మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివారికిని, సాత్వీకముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి" (1 పేతురు 3:15).

సిద్ధపడియుండుట అనగా మొదటిగా మనము ఏ విధంగా జీవిస్తున్నామో చూచుకొనుట. మన జీవితాలలోనికి పరిశుద్ధాత్మను మనము ఆహ్వానించుచు, నీతిగల జీవనము ద్వారా ప్రతీరోజు మన స్వంత సాక్ష్యములను బలపరచుకొనుచున్నామా? ప్రార్థన మరియు లేఖన అధ్యయనము ద్వారా మనతో మాట్లాడుటకు, మనకు అవసరమైన మాటలనిచ్చుటకు మనము ఆత్మకు అవకాశములిస్తున్నామా? హైరమ్ స్మిత్‌కు ప్రభువు సలహా ఇచ్చినట్లుగా, "నా వాక్యమును ప్రకటించుటకు వెదకవద్దు, కానీ మొదట నా వాక్యమును సంపాదించుము, మరియు అప్పుడు మీ నాలుక వదలు చేయబడును" (సిద్ధాంతము మరియు నిబంధనలు 11:21).

రెండవది, సిద్ధపడియుండుట అనగా ముందు చూపుతో ఆలోచించుచు, మీ సాక్ష్యమును పంచుకొనుటకు ఆ రోజు లేక ఆ వారము మీరు పొందగల అవకాశాలను పరిశీలించుట. మీరు ఏదైతే నమ్ముచున్నారో దానిని పంచుకొనుటకు ఒక అవకాశమును అవి మీకేలా ఇవ్వగలవో ఆలోచించుట ద్వారా ఆ అవకాశముల కొరకు మీరు సిద్ధపడవచ్చును.

## రక్షకునిపైన మరియు ఆయన సిద్ధాంతముపైనను కేంద్రీకరించియుండుము.

"సంఘ సభ్యులుగా మనము అనేక విషయాలను గూర్చి సాక్ష్యములను కలిగియున్నప్పటికిని, మనము ఒకరినొకరికి నిరంతరము బోధించి, పంచుకోగల ప్రధాన సత్యములున్నాయి" అని అధ్యక్షులు బల్లార్డ్ బోధించారు. ఆయన ఉదహరించిన జాబితాలో: "దేవుడు మన తండ్రి మరియు యేసే క్రీస్తు. రక్షణ ప్రణాళిక రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తముపై కేంద్రీకరించబడింది.

జోసెఫ్ స్మిత్ యేసు క్రీస్తు యొక్క సంపూర్ణ నిత్య సువార్తను పునఃస్థాపించాడు, మరియు మోర్మన్ గ్రంథము మన సాక్ష్యము సత్యమనుటకు నిదర్శనము." హృదయమునకు హత్తుకున్న ఆ సత్యములను మనము వ్యక్తపరచినప్పుడు, మనము చెప్పినది సత్యమని సాక్ష్యము చెప్పుటకు మనము ఆత్మను ఆహ్వానిస్తున్నాము. "క్రీస్తును గూర్చి పరిశుద్ధమైన సాక్ష్యము చెప్పబడినప్పుడు ఆత్మ నిర్బంధించబడజాలదని" అధ్యక్షులు బల్లార్డ్ నొక్కి చెప్పారు.[2]

## రక్షకుని యొక్క మాదిరి

సమరయ గుండా ప్రయాణము వలన ఆలసిపోయి, రక్షకుడు విశ్రాంతి తీసుకోవటానికి ఒక బావివద్ద ఆగారు మరియు అక్కడ ఒక స్త్రీని కలుసుకున్నారు. ఆయన బావి నుండి నీటిని చేదుకొనుట గురించి ఒక సంభాషణను ప్రారంభించారు. ఆ స్త్రీ ప్రతీరోజు చేయు పనిని ఉపయోగించుట యేసు తనయందు విశ్వసించు వారికి లభ్యమయ్యే జీవజలము మరియు నిత్యజీవమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు అవకాశము ఇచ్చెను (యోహాను 4:13–15, 25–26 చూడుము).

## ఒక సాధారణమైన సాక్ష్యము జీవితాలను మార్చగలదు

ఒక కష్టమైన శస్త్ర చికిత్సా విధానము తరువాత అప్పటి డా. నెల్సన్‌ను ఒక ప్రశ్నను అడిగిన ఒక నర్సును గూర్చి అధ్యక్షులు రస్సెల్ ఎమ్. నెల్సన్ చెప్పారు. "మీరు ఇతర శస్త్రవైద్యుల వలే ఎందుకు లేరు?" ఆమెకు తెలిసిన కొందరు శస్త్రవైద్యులు అటువంటి అధిక ఒత్తిడిగల విధానములను నిర్వర్తించినప్పుడు కోపముగా ఉంటారు మరియు అసభ్యకరమైన మాటలు ఉపయోగిస్తారు.

డా. నెల్సన్ అనేక విధాలుగా జవాబిచ్చియుండవచ్చు. కానీ ఆయన మాములుగా జవాబిచ్చారు, "ఎందుకనగా మోర్మన్ గ్రంథము సత్యమని నేను ఎరుగుదును."

ఆయన జవాబు మోర్మన్ గ్రంథమును అధ్యయనము చేయుటకు నర్సును మరియు ఆమె భర్తను ప్రేరేపించింది. ఆ తరువాత అధ్యక్షులు నెల్సన్ ఆ నర్సుకు బాప్తీస్మమిచ్చారు. దశాబ్దాల తరువాత, టెన్నిసి, అమెరికాలో ఒక స్టేకు సమావేశమునకు అధ్యక్షత్వము వహిస్తుండగా, క్రొత్తగా నియమించబడిన అపోస్తులునిగా, అదే నర్సుతో ఊహించనిరీతిలో కలుసుకొనుటను బట్టి అధ్యక్షులు నెల్సన్ ఆనందించారు. ఆయన యొక్క సాధారణమైన సాక్ష్యము మరియు మోర్మన్ గ్రంథము యొక్క ప్రభావము చేత కలిగిన తన పరివర్తన మరొక 80 మంది యొక్క పరివర్తనకు నడిపించుటకు సహాయపడిందని ఆమె గుర్తు చేసింది.[3]

## అమలు చేయుటకు ఆహ్వానము

మీ సాక్ష్యమును పంచుకొనుటకు భయపడవద్దు. అది మీరు పరిచర్య చేయువారిని దీవించగలదు. ఈ రోజు మీ సాక్ష్యమును పంచుకొనుటకు మీరు ఈ ఆలోచనలను లేక మీ స్వంత వాటిని ఎలా ఉపయోగిస్తారు?

"పరిచర్య సూత్రములు" వ్యాసములు ఒకరినొకరి సంరక్షణ నేర్చుకొనుటకు మనకు సహాయపడుటకు ఉద్దేశించబడినవి — దర్శనములందు సందేశములుగా పంచుకొనబడుటకు కాదు. మనము సేవ చేయు వారిని గూర్చి మనము తెలుసుకున్నప్పుడు, మన సంరక్షణ మరియు కనికరమునకు అదనముగా వారికవసరమైన సందేశమేదో తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ మనల్ని ప్రేరేపించును.

## మీ అనుభవాలను పంచుకొనుము

ఇతరులకు మీరు పరిచర్య చేసినప్పుడు లేక మీరు పరిచర్య చేయబడినప్పుడు, మీ అనుభవాలను మాకు పంపండి. liahona.lds.org కు వెళ్లి, "Submit an Article or Feedback," పై క్లిక్ చేయుము.

## వివరణలు


1. M. Russell Ballard, "Pure Testimony," *Liahona,* Nov. 2004, 40.
2. M. Russell Ballard, "Pure Testimony," 41.
3. In Jason Swensen, "Be Ready to Explain Your Testimony Using the Book of Mormon, President Nelson Says," Church News section of LDS.org, Feb. 6, 2018, news.lds.org.



© 2019 by Intellectual Reserve, Inc. సర్వ హక్కులు కలిగియున్నవి. అ.సం.రా. లలో ముద్రింపబడినది. ఆంగ్ల ఆమోదము: 6/18. అనువాద ఆమోదము: 6/18. *Ministering Principles, March 2019* యొక్క అనువాదము. Telugu. 15764 421